# వరల్డ్ అథ్లెటిక్స్ కీలక నిర్ణయం


## మహిళల ఎలైట్ పోటీల్లో ట్రాన్స్‌జెండర్ల నిషేధం



**న్యూఢిల్లీ, మార్చి 24 (సమ సమాజం):** ట్రాన్స్ జెండర్ల పోటీపై వరల్డ్ అథ్లెటిక్స్ కీలక నిర్ణయం తీసుకుంది. మహిళల ఎలైట్ పోటీల్లో ట్రాన్స్‌జెండర్లు పాల్గొనకుండా నిషేధం విధించింది. దీనిపై జరిగిన ఓటింగ్ లో డిఫరెన్సెస్ ఇన్ సెక్స్ డెవలప్ మెంట్ ఉన్న క్రీడాకారులపై కఠిన ఆంక్షలు విధించాలని వరల్డ్ అథ్లెటిక్స్ నిర్ణయించింది. మహిళా విభాగంలో పోటీ పడే క్రీడాకారుల ప్లాస్మా టెస్టోస్టెరాన్..లీటరకు 2.5 నానోమోల్స్ ఉండాలని స్పష్టం చేసింది. గతంలో ప్లాస్మా టెస్టోస్టెరాన్ లీటర్ కు 5 నానోమోల్స్గా ఉండేది. దీనిపై ఓటింగ్ నిర్వహించగా..71 శాతం మంది నిబంధనలను మార్చడానికి అనుకూలంగా ఓటేశారు. ట్రాన్స్ జెండర్లపై వరల్డ్ అ÷-లథెటిక్స్ నిషేధం విధించడంపై మహిళా అ÷-లథెట్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అనేక క్రీడల్లో ట్రాన్స్‌జెండర్లను కూడా మహిళల విభాగంలో ఆడించడం సమంజసం కాదని.. ఈ క్రీడల్లో తమ శరీర ధారుఢ్యం వల్ల ట్రాన్స్‌జెండర్లు తమపై సులభంగా పైచేయి సాధిస్తున్నారని మహిళల ఫిర్యాదు మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధ్యక్షుడు సెబాస్టియన్ కో వెల్లడించారు. స్పోర్ట్స్‌లో ఉమెన్స్ విభాగాన్ని కాపాడాలనే ఉద్దేశంతోనే నిషేధించినట్లు చెప్పుకొచ్చారు. అలాగే ఈ విభాగంలో ట్రాన్స్‌జెండర్లు పాల్గొనడం వల్ల వచ్చే సమస్యలపై ట్రాన్స్‌జెండర్ అథ్లెట్ నేతృత్వంలో ఒక టాస్క్ ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేస్తామని అతడు తెలిపారు. అమెరికాతో పాటు అనేక దేశాల్లో ట్రాన్స్ జెండర్లతో పోటీ పడాల్సి రావడంపై మహిళా అ÷-లథెట్లు..బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి పోటీలకు సిద్ధమవు తామని..కానీ శారీరక ధారుఢ్యం కలిగిన ట్రాన్స్ జెండర్ల చేతిలో ఓడిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది సరైన విధానం కాదని చెప్పుకొచ్చారు. వరల్డ్ అ÷-లథెటిక్స్ నిర్ణయంతో రెండుసార్లు ఒలింపిక్స్ పతకాలు సాధించిన క్యాస్టర్ సెమెన్యా, 2020 ఒలింపిక్స్ సిల్వర్ పతక విజేత క్రిస్టీన్ ఎంబోమా.., 2016 ఒలింపిక్స్‌లో రన్నరప్‌గా నిలిచిన ఫ్రాన్సైన్ నియోన్‌సాబా వంటి డీఎస్డీ అ÷-లథెట్స్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. అయితే వరల్డ్ అథ్లెటిక్స్ భవిష్యత్‌లో ట్రాన్స్‌జెండర్ల కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తారని తెలుస్తోంది.

# మెస్సీ..మెస్సీ నినాదాలతో మార్మోగిన స్టేడియం

## సొంత స్టేడియంలో 800 గోల్ కొట్టిన మెస్సీ



**న్యూఢిల్లీ, మార్చి 24 (సమ సమాజం):** అర్జెంటీనా కెప్టెన్ లియోనల్ మెస్సీ వరల్డ్ కప్ తర్వాత స్వదేశంలో తొలి మ్యాచ్ ఆడాడు. మ్యాచ్ ప్రారంభానికి ముందు అర్జెంటీనా జాతీయ గీతం ప్లే చేయగానే అతను భావోద్వేగానికి గురయ్యాడు. పనామాతో జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్‌లో ఈ లెజెండరీ ప్లేర్ తనమార్క్ ఆటతో ఫ్యాన్స్‌ను అలరించాడు. ఈ మ్యాచ్‌లో మెస్సీ అరుదైన ఘనత సాధించాడు. కెరీర్‌లో 800 గోల్ కొట్టాడు. అతను ఫ్రీ కిక్‌ను గోల్ పోస్టులోకి పంపించగానే స్టేడియం మొత్తం మెస్సీ.. మెస్సీ.. నినాదాలతో మార్మోగిపోయింది. ఈ మ్యాచ్‌లో అ÷-జ్గ÷ంటీనా 2-0తో పనామాను ఓడించింది. వరల్డ్ కప్ తర్వాత మెస్సీ పీఎస్‌జీ క్లబ్‌కు ఆడాడు. సౌదీ లీగ్‌లో క్రిస్టియానో రొనాల్డో అల్ నస్రీ క్లబ్‌తో ఫ్రెండ్లీ మ్యాచ్‌లో సత్తా చాటాడు. మెస్సీ సారథ్యంలోని అ÷-జ్గ÷ంటీనా ఈ ఏడాది ఫిఫా వరల్డ్ కప్ గెలిచింది. ఖతర్‌లో ఉత్కంఠగా జరిగిన్గ÷నైల్లో ఫ్రాన్స్‌పై 4-2తో విజయం సాధించింది. దాంతో, మూడోసారి విశ్వ విజేతగా అవతరించింది. 2018లో కూడా అ÷-జ్గ÷ంటీనా వరల్డ్ కప్ ్గ÷నైల్ చేరింది. కానీ, జర్మనీ కప్పు ఎగరేసుకుపోయింది. ఆ క్షణం వరల్డ్ కప్ ట్రోఫీని ముద్దాడాలనుకున్న మెస్సీ కల చెదిరింది. అయితే.. ఈసారి మెస్సీ జట్టును ్గ÷నైల్‌కు చేర్చడమే కాకుండా కప్పు కూడా అందించాడు. ్గ÷నైల్లో రెండు గోల్స్ చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఫ్రాన్స్ స్టార్ ప్లేయర్ ఎంబాపే హ్యాట్రిక్ గోల్స్ చేసినా కూడా ఫలితం లేకపోయింది.

# సీరిస్‌ను సొంతం చేసుకున్న బంగ్లా



**ఢాకా, మార్చి 24 (సమ సమాజం):** బౌలింగ్‌లో పేసర్ హసన్ మహముద్ (5/32), బ్యాటింగ్‌లో లిటన్ దాస్ (38 బాల్స్‌లో 10 ఫోర్లతో 50 నాటౌట్) చెలరేగడంతో.. గురువారం జరిగిన థర్డ్ వన్డేలో బంగ్లాదేశ్ 10 వికెట్ల తేడాతో ఐర్లాండ్‌పై గెలిచింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను హోమ్ టీమ్ 2-0తో సొంతం చేసుకుంది. టాస్ గెలిచిన ఐర్లాండ్ 28.1 ఓవర్లలో 101 రన్స్‌కు కుప్పకూలింది. కర్టిస్ కాంపెర్ (36) టాప్ స్కోరర్. లోర్కాన్ టకెర్ (28) ఫర్వాలేదనిపించాడు. హసన్, టస్కిన్ (3/26), ఎబాదత్ హుస్సేన్ (2/29) ధాటి కి ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో 9 మంది సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. టా÷-గ్గ÷ట్ ఛేజింగ్‌లో బంగ్లాదేశ్ వికెట్ కోల్పోకుండా 13.1 ఓవర్లలో 102 రన్స్ చేసి నెగ్గింది. లిటన్‌కు తోడుగా తమీమ్ ఇక్బాల్ (41 నాటౌట్) రాణిం చాడు. హసన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్', ముష్ఫికర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డులు లభించాయి.

# లక్నో, చెన్నైలకు షాక్

## సీజన్‌కు దూరంగా మొహ్సిన్ ఖాన్● చెన్నై ఫాస్ట్ బౌలర్ ముకేశ్ చౌదరీ



**న్యూఢిల్లీ, మార్చి 24 (సమ సమాజం):** పదహారో సీజన్ ఐపీఎల్ కు ముందు లక్నో సూపర్ జెయింట్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంఛైజీలకు షాక్. లక్నో పేసర్ మొహ్సిన్ ఖాన్, చెన్నై ఫాస్ట్ బౌలర్ ముకేశ్ చౌదరీ ఈ సీజన్‌లో ఆడేది అనుమానమే అని సమచారం. గాయంతో బాధపడుతున్న వీళ్లిద్దరూ పూర్తిగా కోలుకోలేదు. ప్రస్తుతం వీళ్లు రిహాబిలిటేషన్‌లో ఉన్నారు. మరోవైపు ఐపీఎల్ 2023కు వారం రోజులే ఉంది. ఆలోపు వీళ్లు ఫిట్‌నెస్ సాధిస్తారా? లేదా? అని లక్నో, చెన్నై జట్లు ఆందోళనతో ఉన్నాయి. 'ముకేశ్ కోసం మేము ఎదురు చూస్తున్నాం. కానీ, మాకు అతను కోలుకుంటాడనే నమ్మకం లేదు. గత సీజన్‌లో అతను మా బౌలింగ్ దళంలో కీలక సభ్యుడు. ఒకవేళ ఈసీజన్‌లో అతను ఆడకుంటే అది మా దురదృష్టం' అని సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ తెలిపాడు. ముకేశ్ 13 మ్యాచుల్లో 16 వికెట్లు పడగొట్టాడు. మొహ్సిన్ 9 మ్యాచుల్లో 14 వికెట్లు తీశాడు. పీఎల్ 16వ సీజన్ మార్చి 31న అట్టహాసంగా ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ గుజరాత్ టైటన్స్, నాలుగు సార్లు ట్రోఫీ విజేత చెన్నై సూపర్ కింగ్స్ తలపడ నున్నాయి. కరోనా కారణంగా గత రెండు సీజన్లను యూఏఈలో నిర్వహించిన విషయం తెలిసిందే. ఈసారి సొంతగడ్డపై జరగనున్న ఐపీఎల్ సరికొత్తగా ఉండనుంది. టాస్ తర్వాత తుది జట్టును ఎంచుకోవడం, ఇంప్యాక్ట్ ప్లేయర్‌ను ఆడించడం వంటివి ఈసారి ఐపీఎల్ ప్రత్యేకతలు. అంతేకాదు ప్రతి టీమ్ సొంతగ్రౌండ్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడనుంది.




# మంచు బ్రదర్స్ మధ్య గొడవలు

**నమ్మినబంటు సారథిపై చేయిచేసుకున్న విష్ణు**
**గొడవ వీడియో సోషల్ మీడియాలో వైరల్**
**ఆగ్రహించిన తండ్రి మోహన్ బాబు**




నిన్న మొన్నటి వరకు బాగానే వున్న మంచు కుటుంబం ఒక్కసారిగా రోడ్డెక్కింది. మంచు అన్నదమ్ములు విష్ణు , మనోజ్ మధ్య గొడవలు భగ్గుమన్నాయి. అయితే ఇక్కడ ఆసక్తికర అంశం ఏంటి అంటే, మంచు విష్ణు అదే కుటుంబ మనిషి అయినా సారథిని కొట్టడానికి వెళ్లడం రచ్చగా మారింది. ఎందుకంటే సారథి మంచు కుటుంబానికి చాలా నమ్మిన బంటు. అతను ఎన్నో ఏళ్ల నుండి మంచు కుటుంబంతో అంటి పెట్టుకొని వున్నాడు. మంచు కుటుంబం పెద్దాయన మోహన్ బాబు ఎక్కడికి వెళ్లినా సారథి ముందు ఉండి అన్నీ చూసుకునేవాడు. ఆ కుటుంబం గురించి తెలిసిన వాళ్ళకి సారథి మంచు కుటుంబానికి ఎంతటి విశ్వాసపాత్రుడో అందరికీ తెలుసు. అలాంటి సారథిని ఎందుకు విష్ణు కొట్టాలని ప్రయత్నం చేసాడు. ఏమి జరిగి ఉంటుంది అని అనుకుంటున్నారు. మంచు మనోజ్ ఫిలిం నగర్ దగ్గర వున్న మోహన్ బాబు ఇంట్లో ఉంటున్నాడు. ఆ ఇల్లు మోహన్ బాబు తన కూతురు లక్ష్మికి ఇచ్చేసారు. అప్పటినుండి లక్ష్మి ఇక్కడ ఉంటోంది, మోహన్ బాబు శంషాబాద్ దగ్గర వున్న ఇంట్లోకి వెళ్లిపోయారు. అక్కడే పెద్ద కొడుకు విష్ణు కూడా ఉంటున్నాడు. లక్ష్మికి చిన్న తమ్ముడు మనోజ్ కి అనుబంధం ఎక్కువ. అందుకని మనోజ్ ఎప్పుడూ ఫిలిం నగర్ లక్ష్మి ఇంట్లో ఉంటూ ఉంటాడు. అలాగే అతను భూమా మౌనిక తో వున్నప్పుడు కూడా లక్ష్మి ఇంట్లోనే ఉండేవాడు. మనోజ్ వివాహం కూడా లక్ష్మి దగ్గరుండి, తన ఇంట్లోనే జరిపించింది. అయితే విష్ణు ఆ వివాహంలో ఆంటీ అంటనట్టుగానే వున్నాడు. అతనికి మనోజ్, భూమా మౌనికను చేసుకోవటం మరి ఇష్టం లేదేమో అని కూడా కొందరు అంటున్నారు. ఆది ఆలా ఉంచితే, మంచు విష్ణు ఒక స్కూల్ కూడా స్టార్ట్ చేసాడు, అది అతనే చూసుకుంటున్నాడు. అలాగే తిరుపతి లోని మోహన్ బాబు విశ్వవిద్యాలం బాధ్యతలు కూడా ఎక్కువ విష్ణు నే చూసుకుంటాడు. మనోజ్ మొదటి నుండీ కూడా వీటన్నిటికీ దూరంగా ఉంటూ వచ్చాడు. అయితే మనోజ్ వివాహం అయ్యాక, బయటకి వచ్చినప్పుడు సారథి ఎక్కువగా మనోజ్ తో ఉంటున్నాడు అని తెలిసింది. ఇద్దరి అన్నదమ్ముల మధ్య కొంచెం సమాచార లోపం ఏర్పడి, ఆ వివాదం మొత్తం సారథి మీద పడిఉండొచ్చు అని కుటుంబానికి సన్నిహితంగా వున్నవాళ్లు అంటున్నారు. తమ్ముడిని ఏమీ అనలేక, సారథి ని కొట్టడానికి వెళ్ళాడు విష్ణు అని కూడా అంటున్నారు. ఈలోగా మోహన్ బాబుకి విషయం తెలిసి, ఇద్దరి కొడుకుల మీద ఆగ్రహం చెందినట్టుగా తెలుస్తోంది. మనోజ్ ని పిలిచి ముందు ఆ వీడియో సాంఘీక మాధ్యమం లోంచి తీసెయ్యమని చెప్పారని తెలిసింది. అయితే సారథి మంచు కుటుంబానికి వ్యతిరేకంగా ఏమి చెయ్యడని మాత్రం అందరికి తెలుసు, కానీ మరి విష్ణుకి కోపం తెప్పించే పని ఏమి చేసాడో త్వరలోనే తెలుస్తుంది.మంచు ఫ్యామిలీలో గొడవలు రచ్చకెక్కాయి. చాలాకాలంగా మంచు విష్ణు, మనోజ్ మధ్య గొడవలు జరుగుతున్నాయని, ఈ ఇద్దరు ఎడ మొహం, పెడ మొహంగా ఉంటున్నారని వస్తోన్న వార్తలకు మరింత బలం చేకూరుస్తూ ఓ వీడియో బయటపడింది. అన్నదమ్ములు విష్ణు, మనోజ్ గొడవ పడిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోని మనోజ్ తన ఫేస్ బుక్ స్టేటస్ లో పోస్ట్ చేయడంతో వివాదం రోడ్డెక్కింది. విష్ణు.. మనోజ్ ఫ్యామిలీకి సన్నిహితంగా ఉంటున్న సారథి అనే వ్యక్తి ఇంటికి వెళ్లి గొడవ పడటం.. అన్నదమ్ముల మధ్య ఆజ్యం పోసింది.అయితే, సారథికి విష్ణుతో పడకపోవడంతో.. విష్ణు గొడవకు వచ్చినట్లు తెలుస్తోంది. సారథితో అన్న విష్ణు గొడవను స్టేటస్‌గా పెట్టాడు మనోజ్. మనోజ్ ఫేస్‌బుక్ స్టోరీ పోస్ట్‌తో ఇప్పుడు కొత్త చర్చకు దారితీసింది. వారి మధ్య విబేధాలను బయటపెట్టింది. ఇళ్లలోకి చొరబడి ఇలా తనవాళ్లను, బంధువులను కొడుతూ ఉంటాడంటూ విష్ణుపై మనోజ్ సీరియస్ అయ్యాడు. తన మనిషి సారథిని కొట్టాడంటూ మనోజ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. గత కొంతకాలంగా అన్నదమ్ముల మధ్య ఆస్తి తగాదాలు ఉన్నాయని, అందుకే మనోజ్ పెళ్లిలో విష్ణు చుట్టం చూపుగా వచ్చి వెళ్లాడనే వార్తలు వినిపించాయి. అయితే, ఈ విషయంపై స్పందించిన మోహన్ బాబు.. ఆ వార్తల్లో నిజం లేదని ఇప్పటివరకు తను ఆస్తి పంపకాలు ఏమీ చేయలేదని, ఇద్దరు కూడా వాళ్ల సొంత సంపాదన తోనే బతుకుతున్నారని చెప్పుకొచ్చారు.

# డీప్‌వీర్ జంటకు ఏమయ్యింది

## రణ్‌వీర్, దీపికలు విడిపోతున్నారా?

## సామాజిక మాధ్యమాల్లో హాట్ చర్చ



ప్రేమపెళ్లిలు చేసుకోవడం, కొన్ని రోజులు కలిసుండడం, ఆ తర్వాత విడిపోవడం.. బాలీవుడ్ ఇండస్ట్రీలో షరా మామూలే. ఎంతోమంది స్టార్స్ అలా విడిపోయారు. తాజాగా మరో జంట ఆ విడాకుల బాటపట్టనుందా అన్న అనుమానాలు బయలుదేరాయి. బాలీవుడ్‌లో చాలా క్రేజ్ ఉన్న జంటల్లో దీపికా పదుకొనే, రణ్‌వీర్ సింగ్ జంట ఒకటి. ఈ జంటని అభిమానులు ప్రేమగా 'డీప్‌వీర్' అని పిలుచుకుంటూ ఉంటారు. వీరిద్దరూ పెళ్లి చేసుకుని పది సంవత్సరాలకు పైగా గడిచిపోయాయి. అయితే.. ఇంతవరకూ వారికి పిల్లలు లేరు. ఈ విషయంపై వారిద్దరూ ఏమాత్రం మాట్లాడేవారు కాదు. ఈ తరుణంలోనే ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోంది. అదే వారిద్దరూ విడిపోతున్నారనేది ఆ వార్తా సారాంశం. దీపిక, రణవీర్ కలిసి ఇటీవల ముంబైలో జరిగిన ఇండియన్ స్పోర్ట్స్ ఆనర్స్ అవార్డ్స్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెడ్ కార్పెట్ పై జరిగిన ఒక సంఘటన వల్ల వారి మధ్య విభేదాలు వచ్చాయనే ప్రచారం అవుతోంది. దానికి సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఆ వీడియోలో దీపిక, రణ్‌వీర్ కలిసి కారులో వచ్చారు. రెడ్ కార్పెట్‌పై నడుస్తూ.. దీపిక చేయి పట్టుకోడానికి రణ్‌వీర్ చేయి చాచాడు. కానీ.. దీపికా మాత్రం తనని ఏమాత్రం పట్టించుకోకుండా ముందుకు వెళ్లిపోయింది. మరోసారి ముందుకు వెళ్లిన రణ్‌వీర్, దీపిక వైపు చూశాడు. కానీ.. దీపిక మాత్రం అతన్ని పట్టించుకోకుండా ముందుకు వెళ్లిపోయింది. అది చూసిన ఈ జంట ఫ్యాన్స్ షాక్‌కి గురయ్యారు. రణ్‌వీర్‌ని దీపిక అవమానించడం కరెక్ట్ కాదంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే.. 'ఈవెంట్‌కు ముందు గొడవ పడడం వల్ల.. వారు అలా ఉన్నారు'.. 'రణ్‌వీర్‌తో దీపిక గౌరవం లేకుండా ప్రవర్తించింది'.. 'వారిద్దరూ గతేడాది విడిపోయి, వేరు వేరుగా నివసిస్తున్నారు. ఆస్తులను కూడా విభజించుకున్నారు. విడాకులు వచ్చే వరకు పబ్లిక్ ఈమేజీ కోసం అలా ఉంటున్నారు' అని వరుసగా రాసుకొస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే.. ఇటీవలే దీపిక 'పఠాన్' సినిమాతో సూపర్ హిట్ సాధించింది. ప్రభాస్‌తో 'ప్రాజెక్ట్ కే', హృతిక్ రోషన్‌తో 'ఫైటెర్' చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. అలాగే.. రణ్‌వీర్ సైతం కరణ్ జోహార్ దర్శకత్వంలో 'రాకీ ఔర్ రాణీకి ప్రేమ్ కహాని', 'తఖ్త్' సినిమాలు చేస్తున్నాడు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in